దుర్గి మండలంలో ఆచార్య నాగార్జున శిల్పకళా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఐఏఎస్ | 1

నారద వర్తమాన సమాచారం

దుర్గి మండలంలో ఆచార్య నాగార్జున శిల్పకళా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఐఏఎస్

మంగళవారం పలనాడు జిల్లా కలెక్టర్ శ్రీ పి. అరుణ్ బాబు దుర్గి మండలం లో ఉన్న ఆచార్య నాగార్జున శిల్పకళా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ శిక్షణ నిర్వహిస్తున్న తీరును సంబంధిత కళాశాల నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి, చెన్నుపాటి సీతారామయ్య లను ని విపులంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిల్పాల చెక్కడం విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, డ్యామా పిడి సిద్ధలింగమూర్తి, మండల రెవెన్యూ అధికారి పని కుమార్ తదితరులు పాల్గొన్నారు…